PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 117 | 11 మంగళవారం ఆగస్టు 2026 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari




## మన కీర్తిపతాకను రెపరెపలాడించారు
### కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

న్యూఢిల్లీ,ఆగస్ట్10(( ప్రజా సీమ )

దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ గెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారి తో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ...మిగతా 2 లో...

## విజయవాడ డీసీపీ కుమార్తె మృతి.. సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

రోడ్డు ప్రమాదంలో విజయవాడ డీసీపీ కుమార్తె అఫీఫా (24) మృతి

గుంటూరు జిల్లా యెటుకూరు వద్ద లారీని ఢీకొన్న కారు

డీసీపీ షరీన్ బేగం కుటుంబానికి సీఎం ప్రగాఢ సానుభూతి



విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షరీన్ బేగం కుమార్తె ఎండీ అఫీఫా (24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో అఫీఫా కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి స్పందిస్తూ.. "ఉజ్వల భవిష్యత్తు ఉన్న అఫీఫా ఇంత చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడగుంటూరు జిల్లా యెటుకూరు వద్ద జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా, ముందు వెళ్తున్న లారీ అకస్మాత్తుగా బ్రేకులు వేయడంతో వీరి కారు వేగంగా వెళ్లి దానిని ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో అఫీఫా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, కారులో ఉన్న మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

## హర్ ఘర్ తిరంగాలో ఉత్సాహంగాపాల్గొనాలి
### ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

న్యూఢిల్లీ,ఆగస్ట్10( ప్రజా సీమ )

మన జాతీయ పతాకం దేశానికి గర్వకారణమని, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సా హంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

మిగతా 2 లో



## స్మార్ట్ రేషన్ కార్డులు విప్లవాత్మక నిర్ణయం
### సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి,ఆగస్ట్10( ప్రజా సీమ )



: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తోందని, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గొప్ప ముందడుగని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేక పోయారని, ఇప్పుడు కొత్త కార్డులు ఇవ్వం వడంతో పాటు, స్మార్ట్ కార్డులు కూడా ఇవ్వ బోతున్నామని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ...మిగతా 2 లో...

## మజ్లిస్‌కు కొమ్ముకాస్తున్న రంగనాథ్

- నాదర్‌గుల్ ఆక్రమణలపై చర్యలు తీసుకుని హైడ్రా
- మీడియాతో చిట్‌చాట్‌లో రాంచంద్రరావు విమర్శలు



హైదరాబాద్,ఆగస్ట్10( ప్రజా సీమ ):

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో నిర్వహిం చిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. రంగనాథ్‌కు మజ్లీస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు. కోర్టును తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదర్‌గుల్‌లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు. ...మిగతా 2 లో...

## స్వచ్ఛమైన పెట్రోల్ మీ బాబు ఇంటి నుంచి వస్తుందా?: బీజేపీ ఎంపీ
### పెట్రోల్‌లో ఇథనాల్ కలపడాన్ని విమర్శిస్తున్న వారిపై బీజేపీ ఎంపీ జనార్ధన్ మిశ్రా ఫైర్

స్వచ్ఛమైన పెట్రోల్ మీ బాబు ఇంటి నుంచి వస్తుందా? అని ఘాటు వ్యాఖ్య
దేశ అవసరాల్లో 80 శాతం ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నామని వెల్లడి
ఇథనాల్ వాడకంతో ఇంజిన్లకు నష్టం జరగదని నిపుణులు చెప్పారన్న ఎంపీ






## అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

- అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన తప్పదు
- హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,ఆగస్ట్10( ప్రజా సీమ )




పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ...మిగతా 2 లో...

## పొలంలో రూ.5 లక్షలు పాతిపెట్టాడు.. ఏడాది తర్వాత బయటకు తీస్తే షాక్!

వచ్చిన డబ్బును దొంగల భయంతో పొలంలో పాతిపెట్టిన వైనం

తర్వాత మర్చిపోయిన రైతు



## డాక్టర్ ప్రియాంక మృతి బాధాకరం.. నిందితులకు కఠిన శిక్ష తప్పదు: పవన్ కల్యాణ్

### హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ డాక్టర్ ప్రియాంక మృతి

మద్యం మత్తులో యువకులు నడిపిన కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలుప్రియాంక మృతి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ తీవ్ర దిగ్భ్రాంతి

నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూస్తామన్న పవన్

మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



రాజమహేంద్రవరంలో కొద్దిరోజుల ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పీజీ వైద్య వికిఎంతో సేవ చేయాల్సిన ప్రియాంక అకాల మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కార్యాలయం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ హృదయవిదారక ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. "డాక్టర్ ప్రియాంక మృతి వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న నిందితులకు కఠిన శిక్షలు పడేలా కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది" అని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఫిన్లాండ్ లో శిక్షణా కార్యక్రమానికి షేక్ జవహర్ మున్నీర్ ఎంపిక

ప్రొద్దుటూరు ఆగష్టు 10 (ప్రజా సీమ):

స్థానిక లింగారెడ్డి కొట్టాలు లోని మండల ప్రజా పరిషత్ స్కూలు ఉపాధ్యాయిని షేక్ జవహర్ మున్నీర్ ఆగస్టు 15న బయలుదేరి ఫిన్ ల్యాండ్ లో జరిగే శిక్షణా కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందుకున్నారు. ప్రాథమిక స్థాయిలో అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, అభ్యాస నైపుణ్యాలను బలోపేతం చేయడానికి ఆగస్టు 17 నుండి 26 తేదీ వరకు ఫిన్లాండ్ లో జరగబోయే ఎఫ్ఎల్ఎన్ శిక్షణా కార్యక్రమంలో షేక్ జవహర్ మున్నీర్ పాల్గొంటారు. మొత్తం 29 మంది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు ఈ శిక్షణకు హాజరవుతున్నారు. 2025 సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా షేక్ జవహర్ మున్నీర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. కడప జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లిన షేక్ జవహర్ మున్నీర్ ని ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రి, ఎంఈఓ-2 శోభా రాణి, పలువురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.



ప్రజాసీమ

# బీసీలతో పాటు అన్ని కులాలకు సమాన అవకాశాలు

సర్వాయి పాపన్న వంటి వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గొప్పతనాన్ని వివరిస్తూ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ఎంతో మంది రాజులు, చక్రవర్తులు చరిత్రలో ఉన్నప్పటికీ, చిన్న జాతిలో పుట్టి పోరాటంతో రాజుగా ఎదిగిన వ్యక్తి సర్వాయి పాపన్న అని అన్నారు. పుట్టుకతోనే చక్రవర్తులుగా మారిన వారితో పోలిస్తే, పాపన్న పోరాడి రాజయ్యారని పేర్కొన్నారు. మేము రాజులమే.. మేము కూడా పాలించగలుగుతాం అనే ఆత్మవిశ్వాసాన్ని పేద, వెనుకబడిన వర్గాల్లో కల్పించిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న అని మహేష్ కుమార్ అన్నారు. పేద వర్గాల కోసం పాపన్న పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుల పెద్దలతో చర్చించి సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మహేష్ కుమార్ తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. సెక్రటేరియట్ ముందు సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. విగ్రహాలు కేవలం పూలమాలలు వేసేందుకు మాత్రమే కాదని, ఆయా మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగేందుకే విగ్రహాలను ఏర్పాటు చేయాలని మహేష్ కుమార్ అన్నారు. సామాజిక సంస్కర్తలు జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను కూడా ఆవిష్కరించనున్నట్లు మహేష్ కుమార్ తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలు, మహిళలు, పేదల కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఎవరు ఎంతో.. వారికి అంత అనేది రాహుల్ గాంధీ నినాదమని తెలిపారు. అదే నినాదంతో తెలంగాణలో కులగణన చేపట్టామని అన్నారు. రాష్ట్రంలో కులగణనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని చెప్పారు. అయితే అసెంబ్లీలో కులగణనకు మద్దతు ఇచ్చిన బీజేపీ.. కేంద్ర స్థాయిలో మాత్రం దానిని అడ్డుకుంటోందని విమర్శించారు. బీసీలు తమ హక్కుల కోసం పోరాడితే కొందరు దానిని ఇతరులకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంగా చిత్రీకరిస్తున్నారని మహేష్ కుమార్ అన్నారు. మా హక్కుల కోసం మేము పోరాడితే.. మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అంటున్నారు. మేము ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. అన్ని కులాలను కలుపుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. తమ కులం నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని తెలిసినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు మద్దతు ఇచ్చారని, కులగణన చేపట్టారని పేర్కొన్నారు. ఎవరినీ ఇబ్బందులకు గురి చేయకుండా అన్ని కులాలను కలుపుకుని సమాన అవకాశాలతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మంత్రిగా ఉన్న సమయంలో శ్రీనివాస్ గౌడ్ పార్టీలకు అతీతంగా బీసీల కోసం, కులాల సంక్షేమం కోసం పనిచేశారని మహేష్ కుమార్ పేర్కొన్నారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బీసీలతో పాటు ఇతర కులాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు. ఈ క్రమంలో పార్టీ పదవుల్లో కూడా సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. 79 శాతం ఉపాధ్యక్ష పదవులను బీసీలకు ఇచ్చామని, అదే సమయంలో అన్ని కులాలకు సమానంగా అవకాశాలు కల్పించామని మహేష్ కుమార్ వెల్లడించారు. కులాల హక్కులు, సామాజిక న్యాయం వంటి అంశాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం లభించేలా ముందుకు సాగడమే లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

## మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

### కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా.. గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టరెంట్‌లో ఏం జరిగిందని మో ప్రశ్నించగా...అదేమీ చిన్న విషయం కాదని.. దేశమంతా సుదీర్ఘకాలం గుర్తు పెట్టుకుంటుందని ల్వ్లీనా తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్‌లో మంచి ప్రదర్శన చేశాం. అది చివరి రోజు. చాలా సంతోషంగా గడపాల్సిన సందర్భం. అందుకోసం ఓ రెస్టరంట్‌కు వెళ్లాం. అయితే, మన మ్యాప్ సరిగా లేదని అనిపించింది. ఇదే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లా. మార్పులు చేస్తామని చెప్పారు. సంబరాలు చేసుకుంటున్న సమయంలో మీరు మ్యాప్ ప్రాముఖ్యతను గుర్తించడం నిజంగా అభినందనీయిటవల్స్ పై భారత్ మ్యాప్ అసంపూర్తిగా ఉండటం లవ్లీనా గమనించింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కశ్మీర్ పూర్తి భూభాగాలను ఆ చిత్రపటంలో చూపించకపోవడంతో సోషల్ మీడియా వేదికగా లవ్లీనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెస్టరంట్ క్షమాపణలు చెబుతూ ఓ ప్రకటనను జారీ చేసింది. అయితే, ఇది కావాలనే చేసిందని.. పొరపాటు కాదని అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరో బాక్సర్ నరేంద్ర బేర్వాల్ గతంలో తనకు పాక్ బాక్సర్‌తో ఎదురైన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. 'పాకిస్థాన్ గురించి ఏ మాట్లాడినా నాకొక స్టోరీ గుర్తుకొస్తుంది సర్. అది 2015 మిలిటరీ గేమ్స్. నా ఫస్ట్ ఫైట్ పాకిస్థాన్ బాక్సర్‌తోనే. అప్పుడు ఉన్నతాధికారులు, సహచరులు ఒకటే చెప్పేవారు. పాక్ బాక్సర్ చేతిలో మాత్రం ఓడిపోవద్దని అనేవారు. ఆ మ్యాచ్‌లో వరుసగా రెండు రౌండ్లలో నేనే గెలిచా. మీరు 2014లో ప్రధానిగా వచ్చారు. మా ఆర్మీ కోచ్ పేరు కూడా నరేందర్ రాణా. దానిని ఉద్దేశిస్తూ సదరు పాక్ బాక్సర్ 'బ్రదర్ నీతో ఓ విషయం చెప్పాలను కుంటున్నా' అని అన్నాడు. సరే చెప్పు అని బదులిచ్చా. 'నీ పేరు నరేందర్. మీ కోచ్ పేరు నరేందర్. మీ ప్రధాని నరేంద్ర. నాకు ఇప్పట్నుంచి ఈ పేరు అంటేనే ఇష్టం ఉండదు ఇక' అని అన్నాడు' అని బాక్సర్ చెప్పాడు. ఆ మాటలకు ప్రధాని మోదీ గట్టిగా నవ్వేశారు.

# భూభారతితో రైతులకు భరోసా కల్పించిన ప్రజాప్రభుత్వం

హనుమకొండ,ఆగస్ట్10( ప్రజా సీమ ):

రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అయితే వాటికి ఎక్కడంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి కు సాగుతోందని, కనీవినీ ఎరగని విధంగా పంటలు పండించామని ఆయన తెలిపారు. గతంలో సేకరించిన ధాన్యాన్ని ౹లాపూరోదని.. పదేండ్లు రాష్ట్రాన్ని దోచుకున్న వారే నేడు గోబెల్స్‌త్రం చేశారు.భవిష్యత్తులో పిల్లలకు వివాదాలు లేని త్రి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి..భూభారతి ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూముల రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. మూడు, నాలుగు విడతల్లో వ్యవసాయ భూములతో పాటు మిగతా ఆస్తులను కూడా మ్యాపులతో సహా అందజేస్తామని, గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి'ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని స్పష్టం చేశారు.ఎలాంటి స్వార్థం లేకుండా రైతుల కోసం పనిచేస్తున్నామని పేర్కొన్న ఆయన.. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీరు తక్కువగా వినియోగించే పంటలనే సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయానికి శంకుస్థాపన మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నూతన భవనాన్ని మంత్రులు కలిసి ప్రారంభించడం జరిగింది. హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సహచర మంత్రులు ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పేయి,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు ఆచూకి లభ్యం

### బాలుడిని సురక్షితంగా తల్లికి అప్పగించిన పోలీసులు

సిద్ధవటం (ప్రజా సీమ)

బొగ్గిడివారిపల్లిలో సోమవారం ఉదయం తప్పిపోయిన బాలుడు పెదిరెడ్డి లివిశ్‌ను ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు ఆచూకి కనుగొని బాలుడి తల్లి స్వాతికి అప్పగించారు. సిద్ధవటం మండలంలోని బొగ్గిడివారిపల్లిలో ఒకటిన్నర సంవత్సరం బాలుడు పెదిరెడ్డి లివిశ్ బాలుడు ఆరుబయట ఆడుకుంటూ కనిపించకుండాపోవడంతో బాలుని తల్లి స్వాతి కన్న కొడుకు కనిపించకపోవడంతో తల్లడిల్లిపోయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు విచారణ చేపట్టారు. నివాసానికి సమీపంలో ఉన్న అరటి తోటలో బాలుడు సురక్షితంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బాలుడిని తల్లి వద్దకు సురక్షితంగా చేర్చారు. జరిగిన సంఘటనపై సమగ్రంగా విచారిస్తున్నట్లు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.



# గంటల వ్యవధిలోనే చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన పోలీసులు





### నిందితుడి అరెస్ట్, రూ.2.08 లక్షల విలువైన బంగారు తాడు స్వాధీనం

పిఠాపురం (ప్రజా సీమ )

పట్టణంలో కలకలం రేపిన చైన్ స్నాచింగ్ కేసును టౌన్ పోలీసులు కేవలం గంటల వ్యవధిలోనే ఛేదించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.2.08 లక్షల విలువైన బంగారు తాడుతో పాటు నేరానికి ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు అని, ఈ నెల 08-08-2026న మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో పిఠాపురం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పల్లపు వీధిలో ఒక దారుణం జరిగింది.65 ఏళ్ల వృద్ధురాలు కమల అనే మహిళ మెడలోని బంగారు తాడును గుర్తుతెలియని వ్యక్తి బలవంతంగా తెంపుకుని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు జతి.చీశీ.146/2026 ఖ/ం 307 దీచీా కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శ్రీ జె. బిందు మాధవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ మహంతి కిషోర్ కుమార్ సూచనలతో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ పర్యవేక్షణలో నిందితుడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ ఫుటేజ్ మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నిందితుడు కుమ్మరి రాజేంద్రప్రసాద్ 55, తండ్రి: సూర్యారావు, గ్రామం: పవర, సామర్లకోట మండలం గా గుర్తించారు.ఘటన జరిగిన గంటల వ్యవధిలోనే అతడిని అదుపులోకి తీసుకుని, దొంగిలించిన వస్తువులను రికవరీ చేశారు. నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నారు అని అన్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు 16 గ్రాముల బరువున్న, సుమారు రూ. 2,08,000/- విలువైన బంగారు తాడు.నేరానికి ఉపయోగించినఞూ39చీణ3833 నెంబర్ గల యాక్టివా బైక్ను స్వాధీనం చేసుకున్నారు .కేసును వేగంగా ఛేదించి, నిందితుడిని అరెస్టు చేసి సొత్తు రికవరీ చేసిన దర్యాప్తు అధికారి సబ్ ఇన్స్పెక్టర్ డి. లోకేష్ మరియు ప్రత్యేక బృందాలను జిల్లా ఎస్పీ జె. బిందు మాధవ్, ఐపీఎస్ అభినందించారు.పోలీసుల హెచ్చరిక ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, ఒంటరిగా ప్రయాణించే సమయంలో విలువైన ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాస్ సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## సులభతర ఆర్థిక లావాదేవీలకు చక్కని వేదిక విజ్‌మోని

### - మదనపల్లెలో అట్టహాసంగా 361వ శాఖ ప్రారంభం

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్‌లో తన సేవలను మరింత విస్తరిస్తూ,విజ్‌మోని (గతంలో యూనిమోని) మదనపల్లె పట్టణంలోని సీటీఎం రోడ్డులో తన 361వ శాఖను ప్రారంభించింది.రెవెన్యూ వార్డ్-15,డోర్ నెంబర్ 15-6-1,మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ శాఖలో గోల్డ్ లోన్స్,ఫారెక్స్ (విదేశీ కరెన్సీ మార్పిడి),అంతర్జాతీయ మనీ ట్రాన్స్‌ఫర్ సేవలు మరియు ట్రావెల్ సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయి.ఈ శాఖను విజ్‌మోని డైరెక్టర్ అండ్ సీఈఓ సి.ఏ.కృష్ణన్.ఆర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మనోజ్ వి.మాథ్యూ (సీఎఫ్ఓ),బి.సతీష్ కుమార్ (సీఓఓ),రతీష్ ఆర్ (సీపీఓ),ప్రకాష్ భాస్కర్ (నేషనల్ హెడ్ - ఫారెక్స్),జాన్ జార్జ్ (నేషనల్ హెడ్ - ట్రావెల్ అండ్ హాలిడేస్),టైటస్ కె (నేషనల్ హెడ్ - గోల్డ్ లోన్స్),టి.శ్రీనివాస్ రెడ్డి (జోనల్ హెడ్ - ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ),కె.వెంకట సుబ్బయ్య (రీజినల్ హెడ్ - విజయవాడ),ఎర్రి చంద్రబాబు (బ్రాంచ్ హెడ్),స్థానిక ప్రముఖులు మరియు వినియోగదారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఈఓ కృష్ణన్.ఆర్ మాట్లాడుతూ 361 అనేది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు.మేము విశ్వాసాన్ని నిర్మించిన,ప్రజల జీవితాలను సులభతరం చేసిన 361 ప్రాంతాలకు ప్రతీక అన్నారు.వ్యవసాయం,విద్య,వాణిజ్య రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న మదనపల్లె ప్రజలకు వేగవంతమైన,పారదర్శకమైన,నమ్మకమైన ఆర్థిక సేవలను అందించడానికి విజ్‌మోని ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.సంస్థ యొక్క సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా మదనపల్లెలోని చీకలగుట్ట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వాటర్ డిస్పెన్సర్,విద్యార్థులకు స్కూల్ బ్యాగులు మరియు విద్యా సామగ్రిని అందజేశారు.గతంలో యూనిమోని పేరుతో ప్రసిద్ధి చెందిన విజ్‌మోని,భారతదేశ వ్యాప్తంగా 350కుపైగా శాఖలతో గోల్డ్ లోన్స్,ఫారెక్స్,విదేశాలకు డబ్బు పంపే సేవలు,ట్రావెల్ కార్డులు,ట్రావెల్ అండ్ హాలిడేస్,డిజిటల్ పేమెంట్స్,వాలెట్ సొల్యూషన్స్ మరియు ఇన్సూరెన్స్ సేవలను అందిస్తున్న విశ్వసనీయ ఆర్థిక సేవల సంస్థ.







# డీఎస్సీపై రాజకీయ ప్రచారం మానుకోవాలి

### నిరుద్యోగ యువతకు వాస్తవాలను తెలియజేయాలి

### టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర

సిద్ధవటం( ప్రజా సీమ)

డీఎస్సీ నియామకాల అంశాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చకుండా, నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని టీడీపీ సిద్ధవటం మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర అన్నారు.డీఎస్సీ పేరుతో వైసీపీ నాయకులు నిర్వహిస్తున్న ర్యాలీలపై స్పందించిన ఆయన, గత ఐదేళ్ల పాలనలో రాజంపేట నియోజకవర్గానికి జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై కూడా ప్రజలకు వివరాలు తెలియజేస్తే మంచిదని సూచించారు.నిరుద్యోగ యువత భవిష్యత్తు ఎంతో ముఖ్యమైనదని, డీఎస్సీ విషయంలో అభ్యర్థుల్లో అనవసరమైన ఆందోళనలు కలిగించే ప్రచారానికి దూరంగా ఉండాలని కోరారు. అభ్యర్థులు ప్రభుత్వం, సంబంధిత శాఖలు విడుదల చేసే అధికారిక ప్రకటనలను మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజంపేట నియోజకవర్గంలో భూ వ్యవహారాలు, ఇసుక రవాణా తదితర అంశాలపై వచ్చిన ఆరోపణలపై కూడా ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని రామచంద్ర అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఈ అంశాలపై తన వైఖరిని ప్రజలకు వివరించాలని కోరారు.

**చంద్రబాబు--లోకేష్ నాయకత్వంలో యువతకు ప్రాధాన్యత**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్య, ఉపాధి, యువతకు అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని రామచంద్ర తెలిపారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**రాజంపేట అభివృద్ధికి కృషి**




రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీ చమ్మర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని పేర్కొన్నారు.రాజకీయ పార్టీల మధ్య విమర్శలు సహజమే అయినప్పటికీ, నిరుద్యోగ యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వీరనాల రామచంద్ర కోరారు. డీఎస్సీ అభ్యర్థులు ఎలాంటి అపోహలకు గురికాకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజలు బ్రాహ్మారథం

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ వెల్లడి**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది.మదనపల్లె పట్టణంలోని 20 వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 15వ రోజుకు చేరుకుంది.ఇందులో భాగంగా సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జననీరాజనం పలికారు.ఈ సందర్భంగా పచ్చిపాల తులసి రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఏపీలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతున్నాయన్నారు.సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలుతో ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతున్నారని ప్రశంసించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే మహమ్మద్ బాషా సమర్థవంతమైన నేతలుగా ప్రజల మన్ననలు అందుకుంటున్నారని కొనియాడారు.20వ వార్డు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని,ఏవైనా ఇబ్బందులు మా దృష్టికి తీసుకొస్తే సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి సహకరిస్తున్న పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రెడ్డి విజయ్,జనరల్ సెక్రటరీ కార్తిక్,బూత్ ఇంచార్జ్ శంకర,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పిఠాపురం శ్రీ కుంతీ మాధవ స్వామి కోనేరును ఆధ్యాత్మిక వైభవంతోనే అభివృద్ధి చేయాలి:

**విశ్వ హైందవ పరిషత్ :**

**పిఠాపురం (ప్రజా సీమ )**

అతి పురాతనమైన, చారిత్రక ప్రాధాన్యత కలిగిన పిఠాపురంలోని శ్రీ కుంతీ మాధవ స్వామి పవిత్ర కోనేరును సాధారణ పార్క్ లేదా వాకింగ్ ట్రాక్‌గా మార్చకుండా, దాని ఆధ్యాత్మిక వైభవాన్ని కాపాడేలా అభివృద్ధి చేయాలని విశ్వ హైందవ పరిషత్ డిమాండ్ చేసింది. కోనేరు అభివృద్ధికి సహకరిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, సోమవారం (ఆగస్టు 10) పిఠాపురం పాడా పీడీకి మరియు కూటమి ప్రభుత్వ నాయకులకు, పరిషత్ ప్రతినిధులు ఒక వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా విశ్వ హైందవ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రతినిధులు మణికుమార్, సురేంద్ర దత్త మాట్లాడుతూ కోనేరు పవిత్రత దెబ్బతినకుండా అభివృద్ధి పనులు జరగాలని కోరారు. వినతి పత్రంలో పొందుపరిచిన ముఖ్య సూచనలు:ఆధ్యాత్మిక నిర్మాణాలు: కోనేరు పరిసరాల్లో పంచమాధవ నమూనా దేవాలయాలు, ధార్మిక కట్టడాలు నిర్మించాలి.భజన, ధ్యాన కేంద్రాలు: స్వామివారి పూజలు, యోగ, ధ్యానం మరియు భజన కార్యక్రమాలకు అనుకూలమైన ప్రత్యేక స్థలాలను కేటాయించాలి.భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి సురక్షితమైన, పరిశుభ్రమైన ఘాట్లను ఏర్పాటు చేయాలి. కోనేరు యొక్క పురాతన నిర్మాణ స్వరూపం, చారిత్రక ప్రాధాన్యత ఏమాత్రం చెడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కోనేటి నీటి పరిశుభ్రతకు, చుట్టూ పచ్చదనం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి.కోనేరు పరిసరాల్లో వాకింగ్ ట్రాక్, సాధారణ పార్కుల ప్రస్తావన లేకుండా కేవలం ఆధ్యాత్మిక కేంద్రంగానే దీనిని తీర్చిదిద్దాలని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హైందవ పరిషత్ నాయకులు సోనబాబు, టి. చిన్న, రమణ బాబు, బాబీ, ఎమ్. రమణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ నిత్య పూజ స్వామి హుండీలు లెక్కింపు

**సిద్ధవటం (ప్రజా సీమ)**

శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం, వంతాటిపల్లి గ్రామం,సిద్ధవటం మండలం కడప జిల్లా కు సంబంధించి ఈ రోజు హుండీలను లెక్కించగా 74,767/–ఆదాయం వచ్చినది.(ఈ ఆదాయం 29.06.2026 నుండి 10.08.2026 వరకు) ఈ కార్యక్రమం లో శ్రీ వృషభ చలేశ్వర స్వామి దేవస్థానము, వేంపల్లి, కార్యనిర్వహణాధికారి కె .సుభాష్, ఆలయ కార్యనిర్వహణాధికారి పి. సురేష్ కుమార్ రెడ్డి, చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి జె.రాజేంద్ర ప్రసాద్, సిద్ధవటం పోలీస్ వారు, ఆలయ అర్చకులు సుబ్రమణ్యం శర్మ, సిబ్బంది చంద్ర,వంతాటి పల్లి గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.



# అప్పుడు గర్జన ఇప్పుడు గప్‌చుప్




**పీఆర్సీపై స్పష్టత ఏదీ?**

**ఐదు డీఏలు పెండింగ్**

**ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అందించిన భరోసా ఏమిటో?**

**ఏపీ బ్యూరో, (ప్రజా సీమ)**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై గతంలో ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ఉద్యమాలు చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు.. ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నాయనే ప్రశ్నలు ఉద్యోగ వర్గాలతో పాటు ప్రజల్లోనూ వినిపిస్తున్నాయి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లకు పైగా గడిచినా పీఆర్సీ కమిషన్ ఏర్పాటు కాకపోవడం, గతంలో ఏర్పాటు చేసిన పీఆర్సీ ప్రక్రియపై స్పష్టత లేకపోవడం, డీఏలు పెండింగ్‌లో ఉండటంపై ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.గత ప్రభుత్వ హయాంలో పీఆర్సీ, డీఏలు, సీపీఎస్ తదితర అంశాలపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా స్పందిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చాయి. అప్పట్లో ప్రభుత్వ విధానాలను తప్పుబడుతూ వరుసగా నిరసనలు, ఆందోళనలు నిర్వహించిన సంఘాలు.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో అదే స్థాయిలో ఎందుకు ప్రశ్నించడం లేదని కొందరు ఉద్యోగులు, ప్రజలు నిలదీస్తున్నారు."ప్రభుత్వం మారితే డిమాండ్ల తీవ్రత కూడా మారిపోతుందా అనే ప్రశ్న ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగుల సమస్యలు ఏ ప్రభుత్వం ఉన్నా ఒకే విధంగా ఉండాలని, రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా ఉద్యోగ సంఘాల పోరాట వైఖరి మారకూడదని పలువురు అభిప్రాయ పడుతున్నారు .పీఆర్సీ ఎప్పుడు, డీఏల పరిస్థితి ఏమిటి,పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా వేతన సవరణ కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. పీఆర్సీ కమిషన్ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం కోసం ఉద్యోగ సంఘాలు ఎదురు చూస్తున్నాయి. మరోవైపు పెండింగ్‌లో ఉన్న డీఏల విడుదలపై కూడా ఉద్యోగుల్లో నిరీక్షణ కొనసాగుతోంది.ఇటీవల జరిగిన ఆర్థిక అంశాలపై ఉన్నతస్థాయి సమావేశాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, వనరుల లభ్యత, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై చర్చ జరిగిన నేపథ్యంలో ఉద్యోగుల డిమాండ్లకు ప్రభుత్వం ఎంతవరకు ప్రాధాన్యత ఇస్తుందన్నది ప్రశ్నగా మారింది.ఉద్యోగుల ఆశలపై ఆర్థిక పరిస్థితి ప్రభావంరాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశించిన స్థాయిలో లేకపోవడం, వివిధ పథకాల అమలుకు భారీగా నిధులు అవసరమవుతున్న నేపథ్యంలో ఉద్యోగుల వేతన సంబంధిత డిమాండ్లను ప్రభుత్వం ఏ విధంగా పరిష్కరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.ఒకవైపు పీఆర్సీ కోసం ఉద్యోగులు ఎదురుచూస్తుండగా.. మరోవైపు డీఏ బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలపై స్పష్టత కోసం ఆశిస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకురావాలని ఉద్యోగుల్లోని ఒక వర్గం కోరుతోంది."గతంలో ఏం చేశాం.. ఇప్పుడు ఏం చేస్తున్నాం,ఉద్యోగ సంఘాల పోరాట చరిత్రను, ప్రస్తుత వైఖరిని పోల్చుకుంటూ ఉద్యోగులు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం వచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వాన్ని ప్రశ్నించిన తరహాలోనే ప్రస్తుత ప్రభుత్వాన్ని కూడా ఉద్యోగుల హక్కుల కోసం ప్రశ్నించాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.అయితే ప్రభుత్వం త్వరలో పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి, ఉద్యోగుల పెండింగ్ డీఏలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలపై సానుకూల నిర్ణయం తీసుకుంటుందా లేక ఆర్థిక పరిస్థితుల పేరుతో మరింత కాలయాపన చేస్తుందా అన్నది వేచి చూడాల్సిందే.ఉద్యోగ సంఘాలు తమ హక్కుల కోసం గళమెత్తుతాయా లేక ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తూ ఉంటాయా అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

# కుండబద్దలు కొట్టి చెప్తున్నాం జగన్ గెలిచేది లేదు,,

**వైకాపాది ఫేక్ రాజకీయం,,**

**ధర్నాలోనూ,ర్యాలీ లోనూ ఒక్క అన్యాయం జరిగిన అభ్యర్థి ఉన్నాడా**

**ఆధారాలు లేకుండా మాట్లాడితే డీఎస్సీ ఉద్యోగులే బుద్ధి చెబుతారు,,,**

**పంతగాని నరసింహ ప్రసాద్,కేకే చౌదరి మండిపాటు**

**రైల్వే కోడూరు (ప్రజా సీమ)**

కుండ బద్దలు కొట్టి చెబుతున్నాం వైసీపీ గెలిచే ప్రసక్తేలేదని, ఫేక్ ప్రచారాలతో వైసిపి ఫేక్ పార్టీ అని మరోసారి తమ పేరును సార్ధకం చేసుకున్నారు అని, మూడు రోజులపాటు చేసిన ధర్నాలో కానీ ర్యాలీలలో కానీ ఒక్క అన్యాయం జరిగిన డీఎస్సీ అభ్యర్థి అయినా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. దమ్ముంటే ఒక్కడినైనా చూపించాలని సవాల్ విసిరారు.అబద్ధాలు, అవినీతి హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి, అత్యంత అవినీతి పరిపాలన అందించిన వైఎస్సార్సీపీని ప్రజలు ఇప్పటికే అగాధంలోకి తొక్కివేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్,రాష్ట్ర ఖాదీ పరిశ్రమల చైర్మెన్ కే కే చౌదరి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా చరిత్రంతా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలతో నిండిపోయిందని, ఇప్పుడు వారు పవిత్రులైనట్లు శుద్ధపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైఎస్సార్సీపీ ఒక "ఫేక్ పార్టీ" అని, పై స్థాయి నాయకుల నుండి కింద స్థాయి వరకు అంతా ఫేక్ ప్రచారాలే చేస్తున్నారని దుయ్యబట్టారు.?మీరు మళ్లీ అధికారంలోకి రావడం ఒక కల అనిఈ సందర్భంగా వైకాపా నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... "జగన్ మోహన్ రెడ్డి గారూ, మీరు మళ్లీ అధికారంలోకి వస్తామనుకోవడం కేవలం ఒక కల మాత్రమే అని కుండబద్దలు కొట్టి చెబుతున్నాం, మీ వైకాపా ఇకపై అధికారంలోకి రాదు" అని స్పష్టం చేశారు. డీఎస్సీ ప్రక్రియపై వైకాపా నాయకులు కావాలని ఫేక్ ప్రచారాలు చేస్తూ, లేనిది ఉన్నట్లు చూపించి అల్లజడులు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు.?రైల్వే కోడూరు ర్యాలీపై సవాల్‌రైల్వే కోడూరులో మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు నాయకత్వంలో వైకాపా నిర్వహించిన నిరాహార దీక్షలు, నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ చేపట్టిన ర్యాలీని ఆయన ఎద్దేవా చేశారు. "నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఎండలో నడుస్తూ కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని షోలు చేస్తున్నారు. ప గ్రామాల్లో ఉన్న కొద్దిమందిని సేకరించి, ఎండలో నడిపించారు. మీరు చెబుతున్నట్లుగా ఆ ర్యాలీలో ఉన్నవారిలో ఒక్కరైనా డీఎస్సీ బధితుల ఉన్నారా అని, 24 గంటల్లో వారిని నిరూపించగలరా" అని మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులుకు సవాల్ విసిరారు.?నారా లోకేష్ అభివృద్ధిని చూసి వైకాపాకు వణుకు పుడుతుందని,విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ, పేద విద్యార్థులకు నాణ్యమైన చదువు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నందుకు నారా లోకేష్ రాజీనామా చేయాలా అని పంతగాని ప్రశ్నించారు. 16 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చి ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నందుకు, పెద్ద పెద్ద కంపెనీలను రాష్ట్రానికి రప్పించి నిరుద్యోగాన్ని నిర్మూలిస్తున్నందుకే వైకాపా నాయకులకు కడుపుమంటగా ఉందన్నారు. లోకేష్ పరిపాలన స్పీడ్ చూసి వైకాపా నాయకులు వణికిపోతున్నారని, ఏం చేయాలో తోచక ఉచ్చ పోసుకుంటున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు.?పిచ్చి వేషాలు కట్టిపెట్టి ఒళ్లు దగ్గర పెట్టుకుని ప్రవర్తించాలని, లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజలే వైకాపా నాయకులను తరిమితరిమి కొడతారని హెచ్చరించారు. ఇకనైనా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని హితవు పలికారు.



# జంట హత్యలు హారిక, ఓబులమ్మ హత్య చేదించిన రిమ్స్ పోలీసులు

**నిందితుడు చెవిటివాండ్ల బాబు అరెస్టు..**

**జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**

**కడప, ఆగస్టు 10 (ప్రజా సీమ) :**

కడప రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాంజనేయపురం దండోరా కాలనీకి చెందిన హారిక (22), సిద్ధవటం మండలం మాచుపల్లె సమీపంలో ఓబులమ్మ హత్య కేసులను కడప పోలీసులు ఛేదించారు. ఘటనలకు సంబంధించి హారిక తండ్రి చెవిటివాండ్ల బాబు (45)ను అరెస్టు చేశారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.పోలీసుల దర్యాప్తు ప్రకారం.. రాజంపేటలోని అన్నమాచార్య కళాశాలలో బీటెక్ చదువుతున్న హారిక ఓ యువకుడితో సన్నిహితంగా ఉండేది. ఆమె చదువుపై దృష్టి పెట్టడం లేదనే కారణంతో తండ్రి ఆమెను కళాశాల మాన్పించి ఇంటి వద్ద ఉంచినట్లు తెలిపారు. హారికకు మొబైల్ ఫోన్ అందుబాటులో ఉండటంపై తండ్రి అసంతృప్తిగా ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఈ నేపథ్యంలో ఆగస్టు 3న ఇంట్లో హారికను హత్య చేసిన అనంతరం, వనిపెంటకు వెళ్లి ఉన్న తన తల్లి ఓబులమ్మను బాబు మోటార్‌సైకిల్‌పై తీసుకెళ్లి సిద్ధవటం మండలం మాచుపల్లె పొలాల వద్దకు తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ ఆమెను కూడా హత్య చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం కొత్తపల్లెలో నివసిస్తున్న తన తమ్ముడి భార్య అయ్యవారమ్మపై దాడికి యత్నించగా, ఆమె తప్పించుకుని కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు.రిమ్స్ పోలీస్‌స్టేషన్‌లో హత్య కేసు, సిద్ధవటం పోలీస్‌స్టేషన్‌లో మరో హత్య, హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా అందుబాటులోకి తెచ్చిన ఆర్‌టీజీఎస్, సీసీటీవీ--360 వ్యవస్థల ద్వారా లభించిన అలెర్ట్‌లను విశ్లేషించి నిందితుడి కదలికలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.రిమ్స్, ఒంటిమిట్ట సీఐలు ఎం.రాజగోపాల్, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, చంద్ర మోహన్ తదితరులు దర్యాప్తులో పాల్గొన్నారు. నిందితుడి నుంచి మూడు మొబైల్ ఫోన్లు, ఒక మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.



# కేవీ పల్లిలో వైసీపీ ర్యాలీ విజయవంతం





## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## నిరుద్యోగ భృతి 3 వేలు చెల్లించాలి.

## పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**కేవీ పల్లి, (ప్రజాసీమ) :**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నాశనం చేస్తూ, నిరుద్యోగ యువత జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుతోందని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం లో విద్యా, నిరుద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం కేవీ పల్లి మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులు, యువత సమస్యలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రాల్లో విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాలు విజయవంతమయ్యాయని, అదే స్ఫూర్తితో నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపించిన చింతల రామచంద్రారెడ్డి, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కోరారు .విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3,000 చొప్పున నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కేవీ పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి నాయకులను పరామర్శించిన స్టేట్ కార్యదర్శి మోహన్ రెడ్డి

**సిద్ధవటం, (ప్రజా సీమ)**





సోమవారం రాష్ట్ర టిడిపి కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి , సిద్ధవటం మండల సింగల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలంలోని శాఖరాజు పల్లె గ్రామపంచాయతీ లోని టిడిపి సీనియర్ నాయకులు,19 నుంచి 24 సంవత్సరం వరకు పార్టీ కష్టకాలంలో విశేష సేవలు అందించిన ఆనే లక్ష్మీ నరసయ్య ని ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఇంటికెళ్లి పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సాయి నగర్ గ్రామ శివారులోని టిడిపి నాయకులు శివ ఇటీవల యాక్సిడెంట్ లో కాళ్లు ఫ్రాక్చర్ అయిన కారణంగా మంచానికే పరిమితమై ఉన్న విషయాన్ని తెలుసుకొని వారిని ఇంటి వద్దకే వెళ్లి పరామర్శించి తొందరగా కోలుకోవాలని వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా స్టేట్ కార్యదర్శి మాట్లాడుతూ ఇటువంటి నిస్వార్థ నాయకులను పార్టీ గుర్తుంచుకోవాలని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎంతో నిబద్ధతతో ఏమీ ఆశించకుండా పార్టీ కోసం చాలా కష్టపడ్డారని, వారు చేసిన కొన్ని కార్యక్రమాలను గుర్తుచేసుకొని పార్టీ కోసం కష్టపడే నిజమైన నాయకులను వెలికి తీసి పార్టీ ఉనికిని పార్టీ ప్రతిష్టతను మరింత ముందుకు తీసుకువెళ్లాలని, అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరింత కాలం అధికారంలో నిలిచే విధంగా చర్యలను తీసుకోవాలని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి తో పాటు సింగిల్విండో చైర్మన్ దశరథ రామానాయుడు గారు మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, మండల టిడిపి అధ్యక్షులు పెగడ హరిప్రసాద్,మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు బాణాలహరి శాకరాజు పల్లె టిడిపి సీనియర్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# మాధవరం 1 లో ఘనంగా 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమం





## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

## సింగల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు

**సిద్ధవటం (ప్రజా సీమ)**

రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను, ప్రజల విజ్ఞప్తులను అడిగి తెలుసుకుంటూ వారి అర్జీలను స్వీకరించారు. పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ విధానాలకు గ్రామీణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజల సంతోషంగా ఉన్నారని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమమే రానున్న రోజుల్లో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని వారు తెలిపారు ?ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఆత్మకూరు నియోజకవర్గ పరిశీలకులు శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం మండల సింగిల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర, మండల ఐటీడీపీ అధ్యక్షులు పెగడ హరి ప్రసాద్,మండల బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి గుండ్ల నాగేంద్ర, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు బాణాల హరి, మండల తెలుగు యువత కార్యదర్శి మామిళ్ళ నరసింహ మరియు భారీ సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉనికి కోసం వైసీపీ అధర్మ పోరాటం

## - బిజెపి నేత గాలి హరిప్రసాద్

**వేంపల్లె (ప్రజాసీమ):**

రాష్ట్రంలో వైసీపీ తన ఉనికిని కాపాడుకోవడానికి అధర్మ పోరాటం చేస్తోందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. సోమవారం బిజెపి నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఏడాది క్రితం జరిగిన డిఎస్సిపై అనవసర రాద్ధాంతం చేస్తూ ప్రజల్లో అలజడులు సృష్టించడానికి వైసిపి దీక్షలు చేయడం సిగ్గుచేటన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం గోవిందుని నామాలను వ్యంగ్యంగా కీర్తిస్తూ పైశాచిక ఆనందాన్ని పొందడం తగునా అని ప్రశ్నించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా గోవిందుని నామాలను పలకడం సబబు కాదన్నారు. కేవలం ఒక మతాన్ని మెప్పించేందుకు అత్యధిక మెజార్టీ కలిగిన హిందువుల ఆరాధ్య దైవమైన వెంకటేశ్వర స్వామిని రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుగా లేదా అని సూటిగా ప్రశ్నించారు. డిఎస్సి అవకతవకల్లో నష్టపోయిన ఏ ఒక్క అభ్యర్థినైనా చూపించగలరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, పుష్పలత, రవి యాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెండేళ్ల కూటమి సంక్షేమ పాలనకు జననీరాజనం





## - సూపర్ సిక్స్ పథకాలతో ఏపీలో నూతన శకానికి నాంది

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా,టిడిపి జిల్లా అధ్యక్షులు సుగవాసి స్పష్టం

## - 14వ వార్డులో అట్టహాసంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**మదనపల్లె (ప్రజా సీమ)**

: కూటమి రెండేళ్ల పాలనకు రాష్ట్ర ప్రజలు జేజేలు పలుకుతున్నారని,సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో సీఎం చంద్రబాబు ఏపీలో నూతన శకానికి నాంది పలికారని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలన దిగ్విజయంగా పూర్తి చేసుకోవడంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని సోమవారం 14వ వార్డ్ పరిధిలో వార్డ్ ఇంఛార్జ్,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా,జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,నియోజకవర్గం అబ్జర్వర్ నెట్టెం వెంకటేష్ లు ముఖ్య అతిథులుగా హాజరు కాగా నాగూర్ వలి వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతని స్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకున్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువమంత్రి నారా లోకేష్ బాబులతో కలిసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ప్రశంసించారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ,ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం,స్త్రీ శక్తి,అన్నా క్యాంటీన్లు,ఎన్టీఆర్ గృహకల్ప,నేతన్న సేవలో వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని,ఈ పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతోందని హర్షం వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో అత్యంత పారదర్శకంగా 16 వేల పైచిలుకు టీచర్ పోస్టులు భర్తీ చేస్తే,అందులో ఏవో అక్రమాలు జరిగిపోయాయని వైసిపి నాయకులు గగ్గోలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. వారు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలను చూసి 2024లో 11 సీట్లకే పరిమితం చేశారని,ఇదే విధానాలను అవలంబిస్తే 2029లో ఆపార్టీ సింగిల్ డిజిట్ కే పరిమితం కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,పట్టణ అధ్యక్షులు నాదెళ్ల అరుణ్ తేజ (చింటూ),వెంకటేశ్వరస్వామి గుడి ఛైర్మన్ గంగారపు నవీన్ చౌదరి,గంగారపు రామ్మూర్తి నాయుడు,గాంధీ,పట్టణ మహిళా అధ్యక్షురాలు రాటకొండ భారతి,బాలు స్వామి,రాటకొండ మధు బాబు ,నాదెళ్ల రమేష్,రామ్మూర్తి, వెంకటేష్,పెరవలి మధు,తాళ్ల గిరి,బాబు నాయు డు,పూల మురళి,సోమశేఖర్, శ్రీరామ్ వినోద్,శ్రీరామ నాగమణి,మహిళా నాయకురాలు బైగారి భారతి నాయుడు ,రాధమ్మ,పులి మహాలక్ష్మి,విజయమ్మ పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీ అవకతవకలపై వైసీపీ నిరసన ర్యాలీ

## 'ఏపీ జెన్-జెడ్ వార్' పేరుతో పిఠాపురంలో ఆందోళన

## విద్యార్థులు, యువతతో కలిసి భారీగా పాల్గొన్న వైసీపీ శ్రేణులు

**పిఠాపురం,(ప్రజా సీమ )**

డీఎస్సీ విషయంలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పిఠాపురంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. 'ఏపీ జెన్-జెడ్ వార్' పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమానికి పిఠాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యం వహించారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. డీఎస్సీ వ్యవహారంలో చోటుచేసుకున్న అవకతవకలపై ప్రభుత్వం సమగ్రంగా స్పందించి, విద్యార్థులు, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ర్యాలీలో విద్యార్థులు, యువతతో పాటు వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల స్థాయి అనుబంధ కమిటీల నాయకులు, సభ్యులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.



# 16 న సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్,జూనియర్ జట్ల ఎంపిక

**రాజంపేట,(ప్రజా సీమ)**

ఈ నెల 16 వ తేదీ ఆదివారం కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో కడప జిల్లా సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్,జూనియర్ విభాగాలలో బాల బాలికల జట్ల ఎంపికలు ఏపీ మోడల్ స్కూల్ పుల్లంపేట నందు నిర్వహిస్తున్నట్లు కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,సెక్రటరీ రామసుబ్బారెడ్డి తెలియజేశారు. సబ్ జూనియర్ విభాగంలో 1-1-2012 తర్వాత జన్మించిన వారు అర్హులు. అలాగే జూనియర్ విభాగంలో 1-1-2009 తర్వాత జన్మించిన వారు అర్హులు. కావున 16 వ తేదీ ఉదయం 9 గంటల కు ఆసక్తి గల క్రీడాకారులు హాజరు కావాలని వారు తెలియజేశారు.

# అయ్యప్ప మాల ధరించిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు

- మాలధారణతో దీక్షభక్తి,నియమం,ఆత్మనిగ్రహాలు పెరుగుతాయని వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిభావంతో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టీడీపీ సీనియర్ నాయకులు యాలగిరి దొరస్వామి నాయుడు సోమవారం అయ్యప్ప మాలధరించారు.అయ్యప్ప స్వామి దీక్షలో భాగంగా మాలధారణ చేసి,నియమ నిష్ఠలతో స్వామివారిని ఆరాధించేందుకు దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష భక్తి,నియమం,ఆత్మనిగ్రహానికి ప్రతీక అని పేర్కొన్నారు.అయ్యప్ప మాల ధరించడంతో ఆధ్యాత్మిక చింతన,భక్తి భావాలు పెరుగుతాయని తెలిపారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా మారాలని,ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.మాలధారణ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొని శ్రీరామ్ చినబాబు,యాలగిరి దొరస్వామి నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా

- లబ్ధిదారునికీ రూ.82 వేల చెక్కు పంపిణీ

వేంపల్లె ప్రజాసీమ:

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా గా నిలుస్తోందని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరబ్రద్ర లు అన్నారు. సోమవారం టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి చేతుల మీదుగా లబ్ధిదారు ఆంజనేయులకు రూ. 82 వేల చెక్కును అందజేశారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం పెద్ద ఉపశమనంగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అత్యవసర వైద్య అవసరాలకు తక్షణ సహాయం అందించడం ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం టిడిపి కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పుంగనూరు జాబ్ మేళా-2026 గోడపత్రికల ఆవిష్కరణ

- నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పిలుపు

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) ఆధ్వర్యంలో పుంగనూరు పట్టణంలోని ఎంసీవీ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20వ తేదీన జాబ్ మేళా-2026 నిర్వహించనున్న సందర్భంగా రూపొందించిన పోస్టర్‌ను అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు.ఈ జాబ్ మేళా ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు,వారి విద్యార్హతలు,నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.జాబ్ మేళాలో 10కుపైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని,500కు పైగా ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అభ్యర్థులకు వేదిక వద్దే నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.ఎస్.ఎస్.సి,ఐటిఐ డిప్లొమా,గ్రాడ్యుయేషన్,పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హతలు కలిగిన ఫ్రెషర్స్‌తోపాటు అనుభవజ్ఞులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశు,జిల్లా ఉపాధి అధికారి,జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి (డి.ఎస్.డి.ఓ) తదితర అధికారులు పాల్గొన్నారు.అన్నమయ్య జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో జాబ్ మేళాకు హాజరై,తమ విద్యార్హతలు మరియు నైపుణ్యాలకు తగిన ఉద్యోగాలను పొందాలని ఏపీఎస్-ఎస్డీసీ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.శ్యామ్ మోహన్ కోరారు.



# రాజంపేట లో ఎయిడ్స్ ఐఈసీ అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ అందరి బాధ్యత

మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ నారాయణ

ఈ నెల 12 నుంచి ముమ్మరంగా రాష్ట్రస్థాయి "95:95:99" ప్రచార కార్యక్రమం

రాజంపేట (ప్రజా సీమ):

అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'ఐఈసీ (×జుజ) పోస్టర్ల'ను రాజంపేట మున్సిపల్ కమిషనర్ ఎల్.లక్ష్మీ నారాయణ సోమవారం తన కార్యాలయంలో లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా హెచ్ఐవీ నివారణ, పరీక్షలు చేయించుకోవడం, సకాలంలో చికిత్స తీసుకోవడం, బాధితులను చికిత్సా సేవలకు అనుసంధానం చేయడంతో పాటు సమాజంలో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ఉన్న అపోహలు, వివక్షను పారద్రోలడంపై ఈ కార్యక్రమం ప్రధానంగా దృష్టి సారించనుంది అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2026 ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు రెండు నెలల పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి "95:95:99" ఐఈసీ ప్రచార కార్యక్రమంలో భాగంగా, కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువత మరియు ప్రజలందరూ ఈ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని వ్యాధి నివారణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో ఐసీటిసి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, సిబ్బంది వంశీ కళ్యాణ్ ,శివయ్య , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మిట్స్ యూనివర్శిటీలో మూడురోజుల జాతీయ సదస్సు ప్రారంభం





- హాజరైన సాంకేతిక ప్రముఖులు సోనాలి అగర్వాల్,టి.టి శ్రీధర్

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ)లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం ఆధ్వర్యంలో అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్),భారత ప్రభుత్వం సహకారంతో కృత్రిమ మేధస్సులో నైతికత మరియు బాధ్యతాయుత సాంకేతికత విశ్వసనీయమైన,సురక్షితమైన,మానవ కేంద్రిత ఏఐ నిర్మాణం అనే అంశంపై సోమవారం మూడురోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అలహాబాద్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రొఫెసర్ సోనాలి అగర్వాల్,బెంగళూరుకు చెందిన వేకెన్ ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ హెల్త్‌కేర్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగానికి చెందిన టి.టి శ్రీధర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ సోనాలి అగర్వాల్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవస్థలు వేగంగా,సమర్థవంతంగా పనిచేయడం మాత్రమే కాకుండా అవి తీసుకునే నిర్ణయాలు ఎలా,ఎందుకు తీసుకున్నాయో మనిషికి అర్థమయ్యే విధంగా ఉండటం అత్యంత ముఖ్యమని తెలిపారు.వాస్తవ జీవితంలో ఏఐ సాంకేతికత వినియోగంలో విశ్వసనీయత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ముఖ్యంగా ఎక్స్‌ప్లైనబుల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎక్స్ ఏఐ) ద్వారా ఏఐ వ్యవస్థల నిర్ణయాలను అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని,ఈ రంగంలో విద్యార్థులు,పరిశోధకులకు విస్తృతమైన పరిశోధనా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విశ్వసనీయ ఏఐ వ్యవస్థల అభివృద్ధిపై మరింత పరిశోధన జరగాలని సూచించారు.అనంతరం టి.టి శ్రీధర్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు,ముఖ్యంగా జెనరేటివ్ ఏఐ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో సాంకేతికతను బాధ్యతాయుతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఏఐ వ్యవస్థల రూపకల్పన నుంచి అమలు వరకు నైతిక విలువలు, పారదర్శకత ,జవాబుదారీతనం తప్పనిసరిగా పాటించాలన్నారు.జెనరేటివ్ ఏఐ విస్తృతంగా వినియోగంలోకి వస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సమర్థవంతమైన ఏఐ గవర్నెన్స్ అవసరమని,ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు ఎదురయ్యే సవాళ్లను కూడా సమగ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ సనత్ హెగ్డే,విభాగాధిపతి డాక్టర్ ఎస్.పద్మ,అధ్యాపకులు,పరి శోధకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవిలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

పెనగలూరు (ప్రజాసీమ)

కేజిబీవిలలో విద్యార్థుల విద్య సామర్థ్యాలను పెంపొందించి 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని ఏపీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల కార్యదర్శి దేవానంద రెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల కార్యదర్శి దేవానంద రెడ్డిసోమవారం పెనగలూరు, చిట్వేలు, పుల్లంపేట, ఓబులవారిపల్లి కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా ప్రమాణాలు, బోధనా విధానం, వసతులు, భోజనం, పరిశుభ్రత తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.నాణ్యమైన బోధన అందించడంతో పాటు, ప్రతిరోజూ బోధించిన పాఠ్యాంశాలపై పరీక్షలు నిర్వహించి, ఫలితాలను విశ్లేషించి విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ప్రత్యేక శిక్షణ అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా ప్రత్యేక బోధన, పునశ్చరణ, నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు.

## పోషకాహారం, మౌలిక వసతులపై దృష్టి

విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. భోజనం నాణ్యత, పరిమాణం, రుచి, పరిశుభ్రతతో కూడినదిగా ఉండాలని ఆదేశించారు. తాగునీరు, పరిశుభ్రత, యోగా, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పెనగలూరు కేజీబీవీలో ఇంటర్మీడియట్ బాలికల కోసం నూతనంగా నిర్మించిన భవనాన్ని త్వరలో అందుబాటులోకి తెస్తామని, త్వరలో అన్ని కేజీబీవీలకు మంచాలు అందజేస్తామని వెల్లడించారు. అసిస్టెంట్ జీసీడీఓలు సబిహా సుల్తాన్, జయలక్ష్మి, పెనగలూరు ఎంఈఓ ఎం.గిరి వరదయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ సుచరిత, సంబంధిత మండలాల ఎంఈఓలు, కేజీబీవీ ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



# మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలి

- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

వేంపల్లె ప్రజాసీమ:

సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాజమండ్రి మెడికల్ కాలేజీ విద్యార్థిని ప్రియాంక మృతి విషయంలో ప్రథమ ముద్దాయి రాష్ట్ర ప్రభుత్వమే అని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి జ్ఞానోదయం కలిగి ఉండాలని సూచించారు. నిందితులు దిశ్వంత్, జోసెఫ్ లు ఆ సమయంలో మద్యం మత్తులో ఉండడం గమనార్హమన్నారు. ఒక ప్రియాంక కేసు మాత్రమే కాదని, మహిళలు, బాలికలపై జరుగుతున్న హత్య, అత్యాచారాల్లో 95 శాతం కేసుల్లో నిందితులు మద్యం మత్తులో, డ్రగ్స్, గంజాయి మత్తులో కూడా ఉండడం గమనార్హమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు సక్రమంగా ఉండాలంటే సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం, దృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వేమయ్య, బద్రీనాథ్, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ-2025లో అక్రమాలపై గర్జించిన వైఎస్ఆర్సిపి శ్రేణులు

- నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో మదనపల్లెలో భారీర్యాలీ

- సిబిఐ విచారణకు ఆదేశించాలని పెద్దఎత్తున నినాదాలు

మదనపల్లె (ప్రజా సీమ) :

పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు డీఎస్సీ-2025 ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు వస్తున్న ఆరోపణలు,అవకతవకలు,అన్యాయాలపై సమగ్ర విచారణ జరిపించి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మదనపల్లెలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పాల్గొన్న యువకులు,విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ర్యాలీని ఉద్దేశించి మదనపల్లె నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ నిసార్ అహమద్ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా డీఎస్సీ అక్రమాలపై విచారణ కోరుతూ వివిధ రకాల ఆందోళనలు ,నిరసనలు ,వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదని నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారపక్షం వైఖరి ఉందని తీవ్రంగా ఆరోపించారు.నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు విమర్శించారు.డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ-2025 నియామకాల ప్రక్రియపై అభ్యర్థులు,నిరుద్యోగ యువతలో అనేక అనుమానాలు ,ఆందోళనలు నెలకొన్నాయని తెలిపారు.అభ్యర్థుల మెరిట్,ర్యాంకులు, రోస్టర్,పోస్టుల కేటాయింపు,కౌన్సెలింగ్ ప్రక్రియ తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.పరిశీలకురాలు అనీషా రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకంగా స్పోర్ట్స్ కోటా నియామకాలపై వస్తున్న ఆరోపణలను కూడా ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.అభ్యర్థుల స్పోర్ట్స్ సర్టిఫికెట్లు,అర్హతలు,మెరిట్,ఎంపిక విధానం తదితర అంశాలను పూర్తిగా పరిశీలించాలని కోరారు.పీలేరు పరిశీలకులు డి.ఉదయ కుమార్ మాట్లాడుతూ విచారణలో అవకతవకలు జరిగినట్లు తేలితే వాటికి బాధ్యులైన అధికారులు ,వ్యక్తులపై కఠినమైన,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అక్రమాల కారణంగా నష్టపోయిన అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.ఎస్ఈసి సభ్యురాలు షమీమ్ అస్లాం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం,సామాజిక న్యాయం,సమాన అవకాశాల హక్కును కల్పించిందని గుర్తుచేశారు.సామాజిక న్యాయం కోసం పోరాటం - అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని వైఎస్సార్సీపీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మనుజా రెడ్డి,సీనియర్ నాయకులు ఎన్.శ్రీనాథ్ రెడ్డి,వైఎస్సార్సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ కరీముల్లా,సి.హెచ్ రామచంద్రా రెడ్డి,ఎంపిపి వెంకట





రమణారెడ్డి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి సి.పి.రాఘవ రెడ్డి,ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున,రాధాకృష్ణా రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్.మస్తాన్ ఖాన్,యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె.ఇర్ఫాన్,విద్యార్థి విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి హేమంత్,పవన్ రాయల్,జిల్లా కార్యదర్శి ఫిరోజ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుదిటి చరణ్,తాజ్ బాషా (క్వాలిటీ నట్స్),నూర్ మొహమ్మద్ ఖాన్,తాహిర్,నాసీర్,కౌన్సిలర్లు ప్రసాద్ బాబు,శ్రీనివాసులు,బిఏ ఖాజా,సుగుణా ఆంజనేయులు,ఈశ్వర్ నాయక్,పాల్ చంద్రశేఖర్ ,బాలగంగాధర్ రెడ్డి,నాయకులు శీలం రమేష్,వెలుగు చంద్ర,కోళ్లబైలు అనిల్ కుమార్ రెడ్డి,బొమ్మిశెట్టి మధు,ఎన్.నవాజ్ అలీ ఖాన్,నూరుల్లా, ఎన్.ఫిరోజ్,మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మహేష్ బాబు,రాజేశ్,చెన్న కృష్ణ,నవీన్,అరుణ్,కొత్తపల్లి నాగార్జున నాయుడు,కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి,ఆర్.ఐ.రమణా రెడ్డి,రాజేంద్ర నాయుడు,రెడ్డి వీరే గౌడ్,శారదా రెడ్డి,భువనేశ్వరి, వినూత బాయ్,నాగమణి, ధనలక్ష్మి,యూనస్,రియాజ్,వలసపల్లి నాగరాజ రెడ్డి,కొత్తవారిపల్లి మహేష్ బాబు,శ్రీకాంత్ రెడ్డి,షేక్ జబి,మాధవ రెడ్డి,ఆవుల సోమశేఖర్ రెడ్డి,సాంబశివ రెడ్డి,ఆవుల విశ్వనాథ్ ,చీకలబైలు చంద్ర, చలపతి, సత్తార్,జైనుల్లా, ఫక్రుద్దీన్,సమద్,సాధిక్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనలో అభివృద్ధి-సంక్షేమంపై ప్రజలకు అవగాహన

పెనగలూరు (ప్రజా సీమా ):

తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , జాతీయ వర్కింగ్గా ప్రెసిడెంట్రా లోకేష్ బాబు , రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పెనగలూరు మండలం అనంతంపల్లి పంచాయతీలో లిరెండేళ్ల అభివృద్ధి -- నమ్మకం -- సంక్షేమం"కార్యక్రమాన్ని పెనగలూరు మండల టిడిపి అధ్యక్షుడు ఎంజర్ల నారాయణ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు తుమ్మల రమణయ్య నాయుడుమాజీ సర్పంచ్ ముక్కారపు శంకరయ్య కస్తూరి కిష్టయ్య, తుమ్మల వెంకటేశు, తుమ్మల శంకరయ్య, మావిళ్ల విజయ్ మరియు టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# డీఎస్సీపై రాజకీయ ప్రచారం మానుకోవాలి

ఐటీడీపి సాయి రాజు

వీరబల్లి (ప్రజా సీమ)



డీఎస్సీ నియామకాల అంశాన్ని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చకుండా, నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాజంపేట ఐటీడీపి జనరల్ సెక్రటరీ సాయి రాజు కోరారు.డీఎస్సీ పేరుతో వైసీపీ నాయకులు నిర్వహిస్తున్న ర్యాలీలపై ఆయన స్పందిస్తూ, గత ఐదేళ్ల పాలనలో రాజంపేట నియోజకవర్గానికి జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులపై ప్రజలకు వివరాలు తెలియజేయాలని సూచించారు.నిరుద్యోగ యువత భవిష్యత్తు ఎంతో ముఖ్యమైనదని, డీఎస్సీ విషయంలో అభ్యర్థుల్లో అనవసర ఆందోళనలు కలిగించే ప్రచారానికి దూరంగా ఉండాలని అన్నారు. అభ్యర్థులు ప్రభుత్వం, సంబంధిత శాఖలు విడుదల చేసే అధికారిక ప్రకటనలను మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజంపేట నియోజకవర్గంలో భూ వ్యవహారాలు, ఇసుక రవాణా తదితర అంశాలపై వచ్చిన ఆరోపణలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని, ప్రస్తుత ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఈ అంశాలపై తన వైఖరిని ప్రజలకు వివరించాలని కోరారు.

### చంద్రబాబు--లోకేష్ నాయకత్వంలో యువతకు ప్రాధాన్యత

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్య, ఉపాధి, యువతకు అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### రాజంపేట అభివృద్ధికి కృషి,,,

రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమ్మర్థి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
చివరగా డీఎస్సీ అభ్యర్థులు ఎలాంటి అపోహలకు గురికాకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సాయి రాజు కోరారు.

# పుష్పా ను తప్పించేందుకేనా?

ఎర్రచందనం కేసులో ట్విస్ట్ ల మీద ట్విస్ట్,,

పుష్ప కోసం శిఖావత్ లు పని చేస్తున్నారా?

13 దుంగలు, స్కార్పియో స్వాధీనం,,

ఫారెస్ట్ అధికారుల తీరుపై స్థానికుల ప్రశ్నలు

సమగ్ర విచారణకు డిమాండ్

ఏపీ బ్యూరో(ప్రజా సీమ)

వీరబల్లి మండలం లో పట్టుబడిన ఎర్రచందనం దొంగల వెనకాల ఉన్న అసలైన పుష్ప ను తప్పించడానికి శకావత్ లే రంగంలోకి దిగినట్లు ప్రజలు కోడై కూస్తున్నారు.సానిపాయి ఫారెస్ట్ పరిధిలో 13 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఫారెస్ట్ అధికారులు ప్రకటించారు. అయితే ఈ ఘటనలో ఉదయం ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారనే సమాచారం ఉండగా, అధికారికంగా ఒక్కరినే ముద్దాయిగా చూపించడం తో మిగిలిన వారు ఏమి అయ్యారో అని ఇప్పుడు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.
సానిపాయి ఫారెస్ట్ పరిధిలోని వీరబల్లి మండలం కొట్టేగి వాండ్లపల్లి సమీపంలో ఆదివారం అర్ధరాత్రి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంతో అటవీ అధికారులు దాడులు నిర్వహించినట్లు సానిపాయి ఫారెస్ట్ రేంజర్ వై.సి. రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో 13 ఎర్రచందనం దుంగలు, ఏపీ 26 ఏఎన్ 7119 నంబర్ గల స్కార్పియో వాహనాన్ని స్వాధీనం చేసుకుని, గాలివీడు మండలం తూముకుంటకు చెందిన తోట వెంకటాద్రిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.
స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగల విలువ సుమారు రూ.2,10,647 ఉంటుందని అధికారులు వెల్లడించారు.

### ముగ్గురా,,ఒక్కరా,,,

అయితే ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారనే సమాచారం స్థానికంగా ఉన్నప్పటికీ, ఒక్కరినే ముద్దాయిగా చూపించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అని పలువురు చర్చించుకుంటున్నారు. మిగిలిన ఇద్దరి వివరాలను అధికారులు ఎందుకు వెల్లడించలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
ముగ్గురు వ్యక్తులు పట్టుబడినట్లు సమాచారం ఉన్నప్పుడు ఒక్క వ్యక్తిపైనే కేసు నమోదు చేయడానికి కారణం ఏమిటి, మిగిలిన ఇద్దరిని ఎందుకు కేసులో చేర్చలేదు, వారిని వదిలిపెట్టారా,లేక



ఎవరైనా వదిలించారా అనే ప్రశ్నలకు ఫారెస్ట్ అధికారులే సమాధానం చెప్పాలి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత ఉందో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ ద్వారా తేల్చాల్సి ఉంది.

### అక్రమ రవాణా వెనుక అసలు పుష్ప ఎవరు?

మరోవైపు ఈ ఎర్రచందనం అక్రమ రవాణా వెనుక వీరబల్లి మండలానికి పుష్ప హస్తం ఉన్నట్లు స్థానికంగా ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యవహారంపై లోతైన విచారణ నిర్వహిస్తే ఎర్రచందనం అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు వ్యక్తులు, వారికి సహకరిస్తున్న వ్యక్తుల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.
ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టాల్సిన బాధ్యత కలిగిన అధికారులు ఎటువంటి ఒత్తిళ్లకు, రాజకీయ ప్రభావాలకు తలొగ్గకుండా వ్యవహరించి, ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### ఆ పుష్ప కు శేఖవత్ అండగా ఉన్నారా?

వీరబల్లి,సుండుపల్లి మండలాల పరిధిలో సాగుతున్న పుష్ప రాజ్యం వెనుక శేఖవత్ అండదండలు పుష్కలంగా ఉండడంతో అక్రమ రవాణా తరచుగా జరుగుతుందని, సోమవారం కూడా అసలైన పుష్ప పేరు బయటికి రాకుండా చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని,ఎప్పుడు పట్టుకున్న అసలు వారి పేరు రాకుండా కొసరి వారితోనే కేసులు నమోదు అవుతుండడంతో ఎర్ర చందనం కాస్తా ఎర్రి చందనంగా మారి నవ్వులపాలు అవుతుంది.కనీసం ఈ కేసులో అయినా అసలు సూత్రధారి బయటికి వస్తారు ఏమో చూడాలి.

# స్టార్టప్‌లతో ఉద్యోగాలు సృష్టించే స్థాయికి యువత ఎదగాలి

- ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో స్టార్టప్ కడప - ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకో సిస్టం పై అవగాహన

వేంపల్లె ప్రజాసీమ:

ఆర్జీయూకేటీ ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో స్టార్టప్ కడప--ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకో సిస్టం అంశంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కడప జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చెందిన స్టార్టప్ కడప -- ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎకో సిస్టం ప్రతినిధి గోవర్ధన్, ఆయన బృందం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్టార్టప్‌లను స్థాపించి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదగడానికి అవసరమైన సూచనలు, అవకాశాలను వివరించారు. నేటి యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల వినూత్న ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావడానికి అవసరమైన సహాయ సహకారాలు, ఆర్థిక సహాయం పొందే మార్గాలను వివరించారు. అనంతరం ఆర్జీయుకేటి డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ, ఆర్కే వ్యాలీలో చదువుతున్న విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. తమ ఆలోచనలు, ప్రతిభతో భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డా. పి. రవికుమార్, డీన్ అకాడమిక్స్ డి. రమేష్ కైలాస్, పరిశోధన--అభివృద్ధి సమన్వయకర్తలు డాక్టర్ బి. కొండారెడ్డి, డాక్టర్ సిహెచ్. రత్నకుమారి, మేనేజ్‌మెంట్ విభాగం అధిపతి డా. కే. కళ్యాణ్ చక్రవర్తి, పీఆర్వో డా. జి. తిరుపతి రెడ్డి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ అబ్రహం, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# గొల్లప్రోలులో ఘనంగా యూటీఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )



గొల్లప్రోలు:యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గొల్లప్రోలు లో ఘనంగా నిర్వహించారు. మెయిన్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు దాడి పద్మనాభం సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూటీఎఫ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు చేదులూరి సూరిబాబు ఆవిర్భావ దినోత్సవ సందేశాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు గడుస్తున్నా, ప్రభుత్వం ఇంతవరకు నూతన పీఆర్సీ కమిషన్‌ను నియమించకపోవడం సరికాదన్నారు. తక్షణమే పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేయాలి2010 ఏప్రిల్ నెలకు ముందు నియమితులైన ఉపాధ్యాయులు కూడా టెట్ పాస్ కావాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, విద్యా హక్కు చట్టం సెక్షన్ 23 (1) కి రాజ్యాంగ సవరణ చేయించడం ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈలోగా ప్రస్తుతం జరుగుతున్న టెట్ పరీక్షలో కనీస అర్హత మార్కులను 40 శాతంగా నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అనిశెట్టి సీతారామరాజు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకి నాగేశ్వరరావు, గొల్లపల్లి సూర్యనారాయణ మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడసాని వెంకట సత్యనారాయణ, గెడ్డమూరి ఈశ్వరరావు, వానపల్లి విజయ శంకర్, బుద్ధరాజు ధర్మరాజు పాల్గొన్నారు. అలాగే ఎస్. సురేష్ కుమార్, ఏ. కామేశ్వరరావు, ఎం.వి. ప్రభాకరరావు, దాసం శ్రీనివాసు, షేక్ అమీరున్నిసా, కె. సుజాత, బి. నాగబాబు, సిహెచ్. గంగాధర్, వానపల్లి సూర్యం, డి. వరలక్ష్మి తదితర ఉపాధ్యాయులు, సంఘ నాయకులు సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

### - బాధితులకు అదనపు ఎస్పీ వెంకటాద్రి భరోసా

మదనపల్లె (ప్రజా సీమ) :

జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.మొత్తం 62 పిర్యాదులు రాగా వీటిలో 28 భూ వివాదాలు,10 ఆర్థిక,10 కుటుంబ వివాదాలు,3 అశాంతి,2 మోసం మరియు 9 ఇతర ఫిర్యాదులున్నాయి.బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన అదనపు ఎస్పీ,ఇక్కడికి రాలేని వారు స్థానిక పోలీస్ స్టేషన్లలో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.ఆ స్టేషన్లలో ఇచ్చిన అర్జీలను సైతం పిజిఆర్ఎస్ కింద పరిగణనలో తీసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు.బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.



## గురిజాలలో ఇంటింటా ఫీవర్, లార్వా సర్వే

### సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

సింహాద్రిపురం ఆగష్టు 10 ప్రజా సీమ:

పరిసరాల పరిశుభ్రత పాటించకపోతే దోమల వ్యాప్తి పెరిగి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి అని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య పేర్కొన్నారు. స్థానిక బిదినంచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురిజాల గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా ఇంటింటా ఫీవర్ (జ్వరం) సర్వే, లార్వా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి, ఎవరికైనా జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉన్నాయా అని వివరాలు సేకరించారు. ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటి తొట్లు, డ్రమ్ములు, పాత టైర్లు, కూలర్లను పరిశీలించి లార్వా ఉనికిని గుర్తించారు. నిల్వ నీటిలో దోమల లార్వా చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది. వీటికి ప్రధాన కారణం నిల్వ నీటిలో పెరిగే దోమలే. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వారానికి ఒకరోజు 'డ్రై డే' గా పాటించి, నీటి పాత్రలను శుభ్రం చేసి ఎండబెట్టాలి. నీటి నిల్వ పాత్రలపై తప్పనిసరిగా మూతలు ఉంచాలి. రాత్రి వేళల్లో దోమతెరలు వాడటం శ్రేయస్కరం. జ్వరం లేదా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి ఉచిత వైద్య సేవలు పొందాలి" అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, ఆరోగ్య కార్యకర్త రమాదేవి, సీహెచ్ఓ లీలా మరియు ఆశా కార్యకర్తలు పద్మ, రాజారంగమ్మ పాల్గొన్నారు.



## పవన్ రాక.. పటిష్ట భద్రత!

### -స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్, ఎస్పీ పరిశీలన

### పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో సభావేదిక, స్టాల్స్, శకటాలు, పరేడ్‌పై సమీక్ష

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

కాకినాడ నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జిల్లా స్థాయి వేడుకలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశం ఉండటంతో అధికారులు ఏర్పాట్లను ప్రతిష్మాత్మకంగా చేపడుతున్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను సంయుక్తంగా పరిశీలించారు. వేడుకల కోసం ఏర్పాటు చేస్తున్న సభావేదిక, వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్, శకటాల ప్రదర్శన, సాయుధ దళాల కవాతు తదితర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులను అడిగి ఏర్పాట్ల పురోగతిని తెలుసుకున్నారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.కట్టుదిట్టమైన భద్రతఆగస్టు 15న జిల్లా స్థాయిలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వేడుకల్లో ఎలాంటి లోపాలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రజలు, అతిథులు, వివిధ శాఖల అధికారులు ఇబ్బందులు లేకుండా కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని పేర్కొన్నారు.



## కలకడలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ






### ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి..

కలకడ ప్రజాసీమ:

గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన లక్ష్యంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2026--27పై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం కలకడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని తెలిపారు.ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలోని వనరులు, ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలను గుర్తించి పారదర్శకంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి, వాటికి అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు.గ్రామాల్లో పేదరిక నిర్మూలన, పరిశుభ్రత, తాగునీటి వసతి, మహిళలు మరియు చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యం తదితర అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని శిక్షకులు వివరించారు.అలాగే 'అందరి ప్రణాళిక--అందరి అభివృద్ధి' కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులందరినీ భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, గ్రామ అభివృద్ధి పటాల ద్వారా అవసరమైన సమాచారాన్ని పొందుపరచడం, రూపొందించిన ప్రణాళికలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానంపై సాంకేతిక అవగాహన కల్పించారు.వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖల అధికారులు, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి గ్రామాల అవసరాలను గుర్తించాలని తెలిపారు. గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళికను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో అనుసంధానం చేయాలని సూచించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల స్థాయి అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, పశు వైద్యాధికారులు, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పర్యవేక్షకులు, వెలుగు సిబ్బంది, సహాయ ప్రాజెక్టు అధికారులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, అభివృద్ధి సహాయకులు, విస్తరణ అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.మాస్టర్ శిక్షకులు సుబ్రమణ్యం, మైసర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, గ్రామ సభల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యం, శాఖల సమన్వయం, ఆన్‌లైన్ ప్రణాళిక నమోదు తదితర అంశాలను వివరించారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజల అవసరాలను గుర్తించి సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, అందుబాటులో ఉన్న నిధులను ప్రజా ప్రయోజనాలకు సక్రమంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు

## ఎల్‌నినో ప్రభావంతో పంటలపై వ్యవసాయ శాస్త్రవేత్తల పరిశీలన






వాల్మీకిపురం ప్రజసీమ

ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో వర్షాలు లేక పంటలు దెబ్బతింటున్న నేపథ్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సోమవారం వాల్మీకిపురం మండలంలో పర్యటించి పంటలను పరిశీలించింది. కు చెందిన కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ కె. మంజుల ఆధ్వర్యంలో ఈ పర్యటన జరిగింది.వ్యవసాయ పరిశోధనా స్థానం, పెరుమాళ్లపల్లి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి, కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన శాస్త్రవేత్తలు వాల్మీకిపురం మండలంలోని మూరేవాండ్లపల్లి, మంచూరు, శాకంవారిపల్లి, అయ్యావారిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఎల్‌నినో ప్రభావంతో పంటల పరిస్థితిని పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.వర్షాలు సకాలంలో కురవకపోవడంతో ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందని రైతులు శాస్త్రవేత్తలకు తెలిపారు. కంది, అలసంద, అనుములు తదితర పంటలను కొన్ని ప్రాంతాల్లో అంతర పంటలుగా సాగు చేస్తున్నట్లు చెప్పారు. బోర్లలో నీటి మట్టాలు కూడా తగ్గిపోవడంతో వేరుశనగ, వరి పంటలను చాలా తక్కువ విస్తీర్ణంలో సాగు చేశామని రైతులు వివరించారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా పశువులకు గడ్డి కొరత ఏర్పడే అవకాశం ఉందని రైతులు శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం తరఫున సైలేజ్ అందిస్తే పశుపోషకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరారు.వర్షాలు పడితే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలిఇకపై వర్షాలు కురిసినట్లయితే కంది, అలసంద, అనుములు, ఉలవ, మినుము, జొన్న, సజ్జ, ఆముదం వంటి తక్కువ నీటితో సాగు చేయగల పంటలను రైతులు సాగు చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు.పంటల నుంచి లభించే వ్యర్థాలు, ఆకులు, చిరుకొమ్మలను తొలగించకుండా కూరగాయలు, పండ్ల తోటలు, పూల తోటల్లో మల్చింగ్ కోసం వినియోగించాలని సూచించారు.అలాగే పొలాల వద్ద వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు వీలైన ప్రాంతాల్లో నీటి సంరక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రతీ రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు.కలికిరిలో ఎల్‌నినోపై అవగాహనఅనంతరం కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో వివిధ గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి ఎల్‌నినో పరిస్థితులు, వాటి ప్రభావం, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు, రైతులు, విద్యార్థినీ విద్యార్థులు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బందితో కలిసి కలికిరి గ్రామంలో ఎల్‌నినో ప్రభావంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ కె. మంజుల, పెరుమాళ్లపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం. శాంతిప్రియ, శాస్త్రవేత్త కె.ఆర్. ఠాగూర్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ బి. సహజాదేవి, డాక్టర్ బి. సంతోష్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అగ్రి పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ త్రివిక్రమ్ రాజు, నీలిమతో పాటు రైతులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని పునరుద్ధరించి,కార్మిక చట్టాలను రద్దుచేయాలి

### - కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డి డిమాండ్

### - జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ నారాయణ్ శర్మకు వినతి

మదనపల్లె (ప్రజా సీమ) :



జాతీయ,రాష్ట్ర స్థాయి సమస్యలను కేంద్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని కిసాన్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ఛైర్మన్ సింగం రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం మదనపల్లెలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నందు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్-అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్.టీ.ఎ) తిరస్కరించి, కొనసాగుతున్న చర్చలను వెంటనే నిలిపివేయాల న్నారు.భారతీయ వ్యవసాయం,పరిశ్రమలు,కార్మికులు,జాతీయ ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావం చూపేలా,పార్లమెంటరీ చర్చ లేకుండా కుదుర్చుకున్న అన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని,ఎటువంటి ఆంక్షలు లేకుండా ఏ వ్యవసాయ ఉత్పత్తులనూ దేశంలోకి అనుమతించకూడదన్నారు.అదేవిధంగా అన్ని పంటలకు సి2ం50 శాతం పద్ధతిలో కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) కల్పించేలా చట్టం చేయాలని ఆ ధరకి ప్రభుత్వం కొనుగోలు చేసేలా చూడాలని కోరారు.దేశవ్యాప్తంగా ఉన్న రైతులు,వ్యవసాయ కూలీలందరి రుణాలను మాఫీ చేయాలని,రుణ భారాన్ని అంతం చేయడానికి రైతు-కార్మికుల ఆత్మహత్యలను నివారించడానికి ఇది చాలా అవసరమన్నారు.ఆత్మహత్య బాధితుల ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం, పునరావాసం అందించాలన్నారు.కనీస వేతనం,నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులందరికీ నెలకు రూ.42,000 కనీస వేతనాన్ని చట్టబద్ధంగా నిర్ధారించాలన్నారు.ఇక చారిత్రాత్మకమైన మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి,బలోపేతం చేయాలని రోజుకు రూ.700 కనీస వేతనంతో సంవత్సరానికి 200రోజుల ఉపాధి పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు.నల్లచట్టాలలైన విద్యుత్ సవరణ బిల్లు -2025,విత్తన బిల్లు - 2025,జాతీయ ఆహార భద్రత చట్టం(ఎన్ఎఫ్ ఎస్ఎ)కు ప్రతిపాదిత సవరణలను తక్షణమే ఉపసంహరించుకోలన్నారు.బలవంతపు భూసేకరణ,కార్పొరేట్ మద్దతుగల భూసమీకరణ విధానాన్ని ఆ భూసేకరణ,పునరావాసం,పునఃస్థాపన (ఎల్ఎఆర్ఆర్) చట్టం 2013,అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఎ) 2006,పంచాయతీల (గిరిజన ప్రాంతాలకు విస్తరణ) చట్టం (పెసా) 1996లలో న్యాయమైన పరిహారం, పారదర్శకత హక్కును పునరుద్ధరించడం వంటి సమస్యలను కేంద్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించి ప్రజలకు మేలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజాసీమ

# కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై రైల్వే కోడూరులో జైల్ బరో కార్యక్రమం!

## పోస్ట్ ఆఫీస్ వద్ద ధర్నా రాస్తారోకో, సిఐటియు రైతు సంఘం నాయకుల అరెస్ట్!!

రైల్వే కోడూరు ( ప్రజా సీమ )

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సోమవారం, తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో, ఇండియన్ పోస్టల్ ఆఫీసు వద్ద, ఉదయం పికిటింగు , రాస్తారోకో, జైల్ భరో కార్యక్రమాన్ని సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు సిహెచ్ చంద్రశేఖర్, మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను ముందుకు తీసుకెళ్తూ కార్మికుల హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తున్నదన్నారు. లేబర్ కోడ్ల అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు పోరాడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాడు సాధించిన, 29 కార్మిక చట్టాలను నాలుగు, కోడ్ లుగా మార్చడం,ఉపసంహరించుకోవాలన్నారు.కేంద్రంలోని ప్రధాని, నరేంద్ర మోడీ,8 గంటల పనిని, 12 గంటలకు పెంచడం, రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలకు పెంచడం, అన్యాయం అన్నారు.కనీస వేతనాలు చట్టం, మంత్లీ వేజ్ యాక్ట్, మారుస్తున్నారన్నారు. కనీస వేతనం 31,000 ఇవ్వాలన్నారు. విద్యుత్ సరవణ బిల్లు-2025ను ప్రవేశపెట్టడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. సులభతర వ్యాపారం పేరుతో విద్యుత్ రంగాన్ని ప్రయివేటీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.300 మందికి పైగా పనిచేసే కంపెనీల్లో కార్మికులను ఎలాంటి నోటీసు లేకుండా తొలగించే విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. "హైర్ అండ్ ఫైర్"విధానాన్ని,తక్షణమేఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మికులకు, సమగ్ర చట్టం చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్స్, కార్మికుల రెగ్యులర్ చేయాలన్నారు. స్కీం వర్కర్లు, అంగన్వాడి, ఆశ, అనిమేటర్స్, మధ్యాహ్నం భోజనం, కార్మికులకు, కనీస వేతనం, 26000 ఇవాళ అన్నారు.మహిళా కార్మికుల రక్షణకు, వారి హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. లేబర్ కోడ్లను వెనక్కి తీసుకునేంత వరకు ప్రజా ఉద్యమాలు, జైల్ భరో వంటి కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం, రాష్ట్ర కమిటీ సభ్యులు, పంది కాళ్ళ మణి, మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, పంటలకు సమగ్ర మద్దతు, సాగునీరు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలను ఉపసంహరించుకోవాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు



చేయాలని ఆయన డిమాండ్ చేశారు, రైల్వే కోడూరులో, ప్రభుత్వం నిర్ణయించిన, బొప్పాయి రైతుల 18 రూపాయలు, కొనసాగించాలని, ధర తగ్గించిన దళారులపై, చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు ఓబిలి పెంచలయ్య మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, 200 పనిదినాలు, రోజు కూలి 700 ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి, కనీస వేతనం, సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు, అరెస్టు అయిన వారిలో, సిఐటియు నాయకులు, సిహెచ్ చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు, పందికాళ్ళ మణి, కెవిపిఎస్ నాయకులు. ఓబిలి పెంచలయ్య. ఈ ఆందోళన కార్యక్రమంలో, పాల్గొన్నవారు. సిఐటియు మండల కన్వీనర్, పి. జాన్ప్రసాద్, లింగాలయానాదయ్య, కరతోటి హరి నారాయణ.అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు, ఎస్ శ్రీలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు, ఎన్.రమాదేవి, కోశాధికారి జి. పద్మ, ఏపీఎండీసీ, మంగంపేట మైనింగ్ వర్కర్స్ యూనియన్, అధ్యక్ష కార్యదర్శులు, పులగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు, బి రాజశేఖర్, పరమేష్, నరసింహులు, రైతు సంఘం చిట్వేలు మండల నాయకులు, కె.శంకరయ్య, వీఆర్ఏ సంఘం నాయకులు, లక్ష్మీకర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి రూ.25 వేలు అందజేయాలి

- నేతన్న సేవ పథకంలో నిబంధనలను సడలించాలి
- చేనేత,జౌళిశాఖ మంత్రి సవితమ్మ ఓర్సు వీరభాస్కర్ వినతి

మదనపల్లె (ప్రజా సీమ)



: నేతన్న సేవలో పథకం నందు నియమ,నిబంధనలు సడలించాలని,అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి రూ.25 వేలు అందజేయాలని ఏపీ సచివాలయంలో రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ,కమిషనర్ శ్రీమతి రేఖారాణిలకి సోమవారం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత ఓబిసి జాతీయ ప్రధాన కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ వినతిపత్రం సమర్పించారు.దీనిపై మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ప్రతి జిల్లా చేనేత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా నేతన్నల సేవలో పథకంపై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఇటీవల ప్రారంభించిన నేతన్నల సేవలో పథకం ద్వారా రాష్ట్రంలోని చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు.ఇప్పటికే 71,536 మంది నేతన్నలకు ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామని,ఇంకా మిగిలిపోయిన అర్హులైన నేతన్నలకు కూడా వారం రోజుల్లో రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.నేతన్నల సేవలో పథకానికి 13,678 మంది దరఖాస్తు చేసుకోగా,అర్హులను గుర్తించి వారికి కూడా నేతన్నల నేస్తం పథకం వర్తింపజేస్తామన్నారు.50 ఏళ్లు నిండిన 85,678 మంది చేనేత కార్మికులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందిస్తున్నామని,62,541 మంది నేతన్నల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని స్పష్టం చేశారు.అర్హత ఉన్న ప్రతి నేతన్నకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు.ఆ దిశగా ఎలాంటి అర్హుడు మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.కావున మన రాష్ట్రంలోని చేనేత కార్మికులు నేతన్నలకు నేతన్న సేవా పథకం ప్రతి ఒక్కరి చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఓర్సు వీర భాస్కర్ మాట్లాడుతూ అర్హులైన వారికి నేతన్న సేవలో పథకం అందిస్తామని స్పష్టంగా తెలియజేశారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక నేతలు మోడెమ్ సూరి,దోడ్డి సురేష్,చేనేత కార్మికులు నేతన్నలు ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాదకర బైక్ స్టంట్లపై ఉక్కుపాదం

## జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్.

కడప ఆగస్టు 10 ( ప్రజా సీమ):

ప్రజా రహదారులపై ప్రమాదకరంగా మోటార్సైకిల్ స్టంట్లు నిర్వహిస్తూ ఇతర వాహనదారులు, పాదచారుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న యువకులపై ప్రత్యేక చర్యలుచేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. సోమవారం కడప ట్రాఫిక్ పోలీస్స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.వాట్సాప్, ఇన్స్టాగ్రామ్లలో లభించిన ఫొటోలు, వీడియోల ఆధారంగా స్టంట్లకు పాల్పడుతున్న పలువురు యువకులను గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. విచారణలో సుమారు 50 మంది వివరాలు సేకరించామని, గతంలో స్టంట్లు చేసి ప్రస్తుతం వాటికి దూరంగా ఉన్న వారి సహకారంతో మరికొందరిని గుర్తించామని చెప్పారు.మోటార్సైకిల్ ముందు చక్రాన్ని గాల్లోకి లేపి నడపడాన్ని 'స్టంట్ మాస్టర్', వెనుక చక్రాన్ని గాల్లోకి లేపి నడపడాన్ని 'స్టాపీ'గా గుర్తించామని తెలిపారు. కొందరు వాహనాల సైలెన్సర్లను అక్రమంగా మార్పులు చేసి పెద్ద శబ్దాలు, మంటలు వచ్చేలా చేసి ప్రమాదకర విన్యాసాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు.ఇలాంటి స్టంట్ల కారణంగా ప్రాణనష్టం, తీవ్ర గాయాలు సంభవించిన ఘటనలు ఉన్నాయని ఎస్పీ పేర్కొన్నారు. యువకులకు స్టంట్లలో శిక్షణ ఇస్తున్నట్లు గుర్తించిన కొందరినీ పోలీసులు గుర్తించారని తెలిపారు.స్టంట్ల నివారణ చర్యల్లో భాగంగా ఇప్పటివరకు సుమారు 40 మోటార్సైకిళ్లను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. గుర్తించిన వారిలో సుమారు 30 మంది మైనర్లు ఉన్నట్లు గుర్తించామని, వారి తల్లిదండ్రులు, సంరక్షకులకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు.ప్రజా రహదారులపై ప్రమాదకర స్టంట్లు, వాహనాల అక్రమ మార్పులకు పాల్పడేవారిపై నిరంతర నిఘా కొనసాగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు. తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, స్టంట్లకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని కోరారు. రహదారులపై ప్రమాదకర స్టంట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




# గొల్లప్రోలులో పుంత రోడ్డు, కాలువ ఆక్రమణ..

**పంటలు నష్టపోతున్నామంటూ పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రైతుల మొర!**

**పాడా పీడీకి వినతిపత్రం అందజేసిన రైతులు, న్యాయవాది కొసిరెడ్డి పేర్రాజు**

**30 అడుగుల రోడ్డును ఒక ట్రాక్టర్ మాత్రమే వెళ్లేలా కుదించిన ఆక్రమణదారులు**

**రైస్ మిల్లు, డెయిరీ ఫామ్ వ్యర్థాలతో నష్టపోతున్న పైనంసర్వే చేయించి, ఆక్రమణలు తొలగించి న్యాయం చేయాలని డిమాండ్!**

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని 2వ హైస్కూల్ ఎదురుగా ఉన్న పుంత రోడ్డు, పక్కనే ఉన్న సాగునీటి కాలువ తీవ్ర ఆక్రమణలకు గురై, స్థానిక రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతున్నారు. గత ప్రభుత్వంలోని కొందరు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల అండదండలతోనే ఈ దారుణమైన ఆక్రమణలు జరిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సోమవారం నాడు రైతులు, వారి తరఫు న్యాయవాది కొసిరెడ్డి పేర్రాజుతో కలిసి పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ పీడీ )ను కలిసి ఒక సమగ్రమైన వినతిపత్రాన్ని సమర్పించారు.గతంలో, అంటే 2000 సంవత్సరంలో అప్పటి ఎంపీ గ్రాంట్ల నిధులతో ఈ 30 అడుగుల పుంత రోడ్డును ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఆ సమయంలో ఈ రోడ్డు గుండా ఒకేసారి రెండు, మూడు ట్రాక్టర్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాకపోకలు సాగించేవి. పుంత లోపల ఉండే వందలాది ఎకరాల పొలాలకు వెళ్లేందుకు రైతులకు ఇది ఏకైక ప్రధాన మార్గంగా ఉండేది.గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేల రాజకీయ అండదండలు చూసుకుని ఒక రైస్ మిల్లు యజమాని పుంత రోడ్డు పక్కనే ఒక పెద్ద గోడౌన్ నిర్మించారు. ఈ క్రమంలో ఆయన పుంత రోడ్డుతో పాటు, పొలాలకు నీరు వెళ్లే కాలువను సైతం పూర్తిగా ఆక్రమించేశారు. లోపలి పొలాలకు సాగునీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేశారు.దీనిపై బాధితులైన రైతులు ఎన్నోసార్లు సదరు రైస్ మిల్లర్ వద్దకు వెళ్లి, తమకు అన్యాయం చేయవద్దని, కాలువ మార్గాన్ని వదిలిపెట్టాలని బ్రతిమాలినా ఆయన ఏమాత్రం లెక్కచేయలేదు. రాజకీయ బలంతో రైతులను బెదిరింపులకు గురిచేశారు. ఈ క్రమంలోనే, సదరు రైస్ మిల్లర్ దారిలోనే మరికొందరు పుంత లోపల ఉన్న రైతులు కూడా స్ఫూర్తి పొంది, మిగిలిన పుంత రోడ్డును ఆక్రమించుకుని సాగు చేయడం



మొదలుపెట్టారు. దీనివల్ల 30 అడుగుల వెడల్పు ఉన్న రోడ్డు కాస్తా, ప్రస్తుతం కేవలం ఒకే ఒక్క ట్రాక్టర్ అతికష్టం మీద వెళ్లేలా ఇరుకుగా మారిపోయింది.ఇదిలా ఉండగా, పుంత లోపలి వైపు ఉన్న ఒక రైతు తన పొలాన్ని ఒక డెయిరీ ఫామ్‌కు లీజుకు ఇచ్చారు. సదరు డెయిరీ ఫామ్ నిర్వాహకుడు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ, ఫామ్ నుంచి వచ్చే పశువుల వ్యర్థాలను, రసాయన జలాలను నేరుగా సాగునీటి కాలువల్లోకి వదులుతున్నారు. ఈ మురుగునీరు పంట పొలాల్లోకి చేరడం వల్ల చేతికొచ్చిన పంటలు కుళ్లిపోయి, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాల్లో మునిగిపోతున్నారు.పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు విన్నపంప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందనే ఆశతో రైతులు ఈరోజు 'పాడా' పీడీకి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ప్రస్తుత ప్రభుత్వం ద్వారా రెవెన్యూ అధికారులతో పూర్తిస్థాయి సర్వే చేయించాలని కోరారు. ఆక్రమణదారుల నుంచి పుంత రోడ్డును, కాలువను విడిపించి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేకంగా స్పందించి, తమ పొలాలకు సాగునీరు అందేలా చూసి, తగిన న్యాయం చేయాలని గొల్లప్రోలు రైతాంగం ముక్తకంఠంతో వేడుకుంటోంది.

# మెగా డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్సీపీ నిరసనలు

## కూటమి ప్రభుత్వ భరతం పట్టిన భరత్ కుమార్ రెడ్డి తల్లెం.

రైల్వే కోడూరు ( ప్రజా సీమ )

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లో నిర్వహించిన ర్యాలీ లో భాగంగా మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్సీపీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా 5వ రోజు చేపట్టిన నిరసనల్లో భాగంగా వైస్సార్సీపీ మాజీ మీూా కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి, కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, తల్లెం భరత్ కుమార్ రెడ్డి నల్ల కండువాలు వేసుకొని నిరసన ర్యాలీ సాగించారు...ఈ సందర్భంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ, నిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని మండిపడ్డారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలపై తక్షణమే స్పందించాలని, లేనిపక్షంలో నిరుద్యోగులను వెంటేసుకుని ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు... ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మహిళలు, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



# యు.కొత్తపల్లి మండలంలో కోతుల బెడద తక్షణమే నివారించాలి.

## డీఎఫ్ఓకు జనసేన నాయకుల వినతి

పిఠాపురం నియోజకవర్గం(ప్రజా సీమ )

యు.కొత్తపల్లి మండల పరిధిలోని ఎండపల్లి, అమీనాబాద్ గ్రామాల్లో కోతుల గుంపులు ప్రజలపై దాడులు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని జనసేన పార్టీ నాయకులు జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్ఓ) శ్రీ రామచంద్రరావును కోరారు. సోమవారం కాకినాడలోని అటవీశాఖ కార్యాలయంలో యు.కొత్తపల్లి మండల జనసేన పార్టీ ఇంచార్జ్ రావు అక్షయ్, గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ మురాల శెట్టి సునీల్ కుమార్ తో కలిసి జిల్లా అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, కోతుల దాడుల కారణంగా ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావాలంటనే భయాందోళనలకు గురవుతున్నారని డీఎఫ్ఓ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఈ కోతుల గుంపుల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. తోటల్లోని పంటలను నాశనం చేయడమే కాకుండా, ఇళ్లలోకి చొరబడి నిత్యావసర వస్తువులను ఎత్తుకెళ్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కోతుల దాడుల నుంచి ప్రజలకు తగిన రక్షణ కల్పించడంతో పాటు, గ్రామాల్లో సంచరిస్తున్న కోతులను సురక్షితంగా పట్టుకుని దట్టమైన అటవీ ప్రాంతాలకు తరలించేందుకు అటవీశాఖ తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్



చేశారు. దీనిపై జిల్లా అటవీశాఖ అధికారి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే సిబ్బందిని పంపి కోతులను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma